



# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 24-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 37 సంచిక : 272 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఇసుక అక్రమ రవాణాను క్షమించేది లేదు

### అధికారులతో సీఎం సమీక్ష .. సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: ఇసుక అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాను సహించేది లేదని స్పష్టం చేశారు. శనివారం ఇసుక రీచ్‌లు, ఇరిగేషన్ పనులపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. ఇసుక రీచ్‌ల నిర్వహణ బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను సహించేది లేదని, అక్రమంగా ఇసుక తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## కాంగీ కుటుంబ పాలనకు స్వస్తి

- కాంగ్రెస్ పాలనను తప్పుపట్టిన మోదీ
- మోహన్‌పుర ఇరిగేషన్ ప్రాజక్టు ప్రారంభం
- 'మేక్ ఇన్ ఇండియా' నా ఆలోచనకు ప్రతిరూపం
- ప్రాజెక్టు ప్రారంభ సభలో ప్రధాని మోదీ



రాయ్‌గఢ్: కాంగ్రెస్ కుటుంబపాలనపై ప్రధాని మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఏక కుటుంబ పాలనను స్తుతిస్తూ దేశానికి వన్నెతెచ్చిన ఎందరెందరో ప్రముఖుల సేవలను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన ఓ పార్టీ ఏనాడూ ప్రజలను, వారి కష్టాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మధ్యప్రదేశ్‌లోని రాయ్‌గఢ్ జిల్లాలో మోహన్‌పుర ఇరిగేషన్ ప్రాజక్టును ప్రధాని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపక్షాలు అబద్ధాలు వ్యాప్తి చేస్తూ గందరగోళం, నిరాశావాదం సృష్టిస్తున్నాయని తప్పుపట్టారు. ప్రజలు మాత్రం బీజేపీని, ప్రభుత్వాన్ని బలంగా విశ్వసిస్తున్నారని అన్నారు.

యువతలో నైపుణ్యాలను పెంచి అవకాశాలు కల్పిస్తే వారు దేశానికి సేవలందించే సామర్థ్యాన్ని సంతరించుకుంటున్నారన్నదే తన విజన్ అని మోదీ చెప్పారు. స్టార్టప్స్, 'మేక్ ఇన్ ఇండియా' వంటివి తన ఆలోచనకు ప్రతిరూపాలని చెప్పారు. గత నాలుగేళ్లుగా తాము విసుగు, విరామం లేకుండా పనిచేశామని, ప్రజల్లో విశ్వాసాన్ని పాదుకొలిపామని చెప్పారు.

ఒకప్పుడు జబ్బుపడిన రాష్ట్రంగా పిలుచుకునే మధ్యప్రదేశ్‌ను తమ హయాంలో అభివృద్ధి బాట పట్టించామని, పేదలు, రైతులు, అణగారిన వర్గాల సాధికారితకు బీజేపీ కృషి సాగిస్తోందని మోదీ చెప్పారు.

## 'దానం'కు గులాబీ కండువా

### కాంగ్రెస్‌నుంచి భారీగా వలసలు

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన కాంగ్రెస్ సీనియర్ నేతల దానం నాగేందర్ టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం ముహూర్తం కూడా ఖరారైంది. ఆదివారం నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో దానం గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ విషయాన్ని ఆయన అనుచరులు ధృవీకరించారు. కాగా, టీ కాంగ్రెస్‌లో కీలక నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. గ్రూపు రాజకీయాలు తరువాయి 2లో..



## పార్లమెంట్ దేవాలయం లాటిది

### ఎంపీలకు స్పీకర్ సూచన

న్యూఢిల్లీ : పార్లమెంట్ దేవాలయం లాంటిదని అలాంటి చోట ప్రజల సమస్యల పరిష్కారాల కోసం చర్చలు జరగాలని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ వ్యాఖ్యానించారు. ఇటీవల పార్లమెంట్ ఉభయసభల్లో చోటు చేసుకుంటున్న ఘటనలపై మహాజన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీలో విజన్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన వర్క్ షాప్‌లో పాల్గొన్న స్పీకర్ పార్లమెంట్ కార్యకలాపాలపై మాట్లాడారు. సమస్యల గురించి చర్చించాల్సిన చోట సభ్యుల మధ్య వాగ్వాదాలు జరుతున్నాయని మహాజన్ ఆవేదన వ్యక్తం చేశారు.

సభా కార్యకలాపాలను ప్రజలు గమనిస్తున్న తరువాయి 2లో..

## వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం

### మంత్రి నారా లోకేశ్ జోస్యం

కుప్పం: రాష్ట్రంలో కార్యకర్తల ఉత్సాహం, ఉత్తేజం చూస్తుంటే 2019 ఎన్నికల్లో రికార్డులు బద్దలు కావడం ఖాయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబేనని చెప్పారు. చిత్తూరు జిల్లా పర్యటనలో ఉన్న లోకేశ్ శనివారం కుప్పంలో తెదేపా బూత్ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గం తెదేపాకు కంచుకోట అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ.25వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని.. ఇటుక ఇటుక పేర్చి తరువాయి 2లో..




## అవినీతి నిరూపిస్తా.. కాదంటే జైలుకెళతా

- హెూదా వద్దు.. ప్రత్యేక ప్యాకేజీ కావానే సీఎం చెప్పారు
- మీడియా ప్రతినిధుల సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అవినీతిని నిరూపిస్తానని.. అలాకాకపోతే తాను జైలుకు వెళ్లడానికి సిద్ధమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందాన కేంద్ర ప్రభుత్వ సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధి పొందుతోందన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రానికి ఏమీ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రత్యేక హోదా విషయంలో 5 వేల కోట్ల రూపాయలు, ప్రత్యేక ప్యాకేజి 16000 కోట్ల రూపాయలు ఒప్పుకున్న మాట అవాస్తవమా అని ప్రశ్నించారు.

విశాఖపట్నం రైల్వే జోన్, దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంటుకు సంబంధించి విభజన చట్టంలో పరిశీలన చేయమని ఉందని, తరువాయి 2లో..




### ఆరోగ్యం క్షీణించినా

## ఉక్కు సాధనే లక్ష్యం

### విభజన హామీలు అమలు చేయాలి
### నాల్గో రోజుకు చేరుకున్న ఆమరణ దీక్ష
### ఎంపీ రమేశ్

కడప : ఉక్కు పరిశ్రమ సాధన కోసం కడప జడ్పీ కార్యాలయం ఆవరణలో ఎంపీ సీఎం రమేశ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరింది. దీక్షలో ఉన్న ఎంపీ రమేశ్, ఎమ్మెల్సీ బీటెక్ రవికి రిమ్స్ వైద్యులు శనివారం ఉదయం పరీక్షలు నిర్వహించారు. వారి షుగర్ లెవల్స్ తగ్గుతున్నాయని వైద్యులు తెలిపారు. ఇద్దరూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీక్షా శిబిరంలోనే సీఎం రమేశ్ వెంట ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఈ సందర్భంగా సీఎం రమేశ్ మాట్లాడుతూ.. ఆరోగ్యం క్షీణించినా దీక్ష కొనసాగిస్తానని చెప్పారు. ఉక్కు పరిశ్రమ కోసం ప్రాణం పోయినా లెక్క చేయనని స్పష్టం చేశారు. విభజన హామీలను కేంద్రం విస్మరించిందని మండి పడ్డారు. ప్రజల సహకారంతో దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.



# సంగీతం సప్తస్వర శోభితం

## కాకుమాను రాజశిఖామణి



విజయనగరం: సంగీతం సప్తస్వర శోభితమని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి అన్నారు. ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో కొత్తఅగ్రహారం శారదా విద్యాపీఠ్‌లో జరిగిన సంగీత పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సప్తస్వరాలు మనసును పులకింపచేసే భగవత్‌ప్రసాదాలు అని సంగీతాన్ని ఆస్వాదించని జీవి ఉండదని అన్నారు. లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ ఘంటసాల, సుశీల, రామకృష్ణ, సాలూరు రాజేశ్వరరావు, హనుమంతరావు, ద్వారం వంటి మహనీయుల పాదధూళితో పవిత్రమైన విజయనగరం సంగీతానికి ఆలవాలమని అన్నారు. ఈ సందర్భంగా 2018 సంవత్సరానికి గాను సంగీతపురస్కారాలను ప్రముఖ సంగీత విద్వాంసులు మెహర్‌లత, ఎస్.ఉషాకామేశ్వ రిలకు క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణలు అవార్డులను ప్రదానం చేసారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పివిఎల్ సుబ్బారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నా ఊరు విజయనగరం సంస్థ వ్యవస్థాపకురాలు గుమ్ములూరి విశాలాక్షి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు, సాంస్కృతిక సలహాదారు సి.హెచ్.సతీష్ పాల్గొన్నారు.

**అలరించిన సంగీత కచేరీ:**

కార్యక్రమంలో తొలుత సద్గురు సంగీతాలయ వ్యవస్థాపకురాలు ఎస్.ఉషాకామేశ్వరి, కౌముదీ పాణిగ్రాహి, కె.శ్రీజగన్నాథ్‌లు మహాగణపతిం, గోవిందా గోవిందా, శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ, భో శంభో గీతాలను ఆలపించగా, మెహర్ మ్యూజిక్ అకాడమీ స్థాపకురాలు మెహర్‌లత, టి.హారిక, ఎన్ జె పి చంద్రిక, సి.హెచ్.శ్రీవర్షిత, కె.సత్య వాగ్దేవి, కె.ఉదయశ్రీల, కె.శ్రీనిధి బృందం తెలిసితే మోక్షము, అమ్మలాల, అక్కలాల అంటూ చక్కటి కీర్తనలను ఆలపించారు. వయోలిన్‌పై కె.విజయలక్ష్మి, మృదంగంపై హృషీకేశం వాద్య సహకారాన్ని అందించారు.

# శ్రీజగన్నాథస్వామికి ప్రత్యేక పూజలు

విజయనగరం: స్థానిక సంతపేట శ్రీజగన్నాథస్వామి వారి ఆలయంలో శనివారం ఏకాదశి పురస్కరించుకునిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పన్నీర్ల ఆళ్వార్లలో ప్రముఖులైన శ్రీ పెరియాళ్వార్ (విష్ణుదత్తులు)దివ్యనక్షత్ర దినోత్సవంగా తిరుమలతిరుపతి దేవస్థానం ద్రవిడ వేద పండితులు గుదిమెళ్ళ అనంత వెంకట జగన్నాథస్వామి పర్యవేక్షణలో పంచామృతస్నపన, తిరుమంజపం, పెరియాళ్వార్ తిరుముడి, తీర్థప్రసాదవితరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వెంకట రమణాచార్యులు, పవన్ కళ్యాణ్ మరియు శ్రీ జన్నాథస్వామి సేవా సమితి సభ్యులు, కె.ప్రకాష్, బాబాజీ, ఆనందరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా నృత్యోత్సవం

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగిన నృత్యోత్సవం కన్నులపండువగా జరిగింది. ఎం.మానస జ్యోతి నృత్యదర్శకత్వంలో శ్రీ సాయి లలితా నృత్యకళానికేతన్‌కు చెందిన కె వి ఎస్ మోహనిక, కె.నిఖిత, జి.సత్యలత, బి.వర్షిణి, పి.తేజస్విని బృందం ఒక పరికొకపరి, గణనాయక, కృష్ణం కలయసఖి సుందరం, నగుమోము, కులుకల నడువగా అమ్మలారా, ధింతార ధినన గీతాలకు నృత్యం చేయగా, శారదా విద్యాపీఠ్‌కు చెందిన విద్యార్థినులు ఎ.సాయిచంద్రిక, పి.నిఖిత, ఎ.సాయిలహరి, కె.ప్రశాంతి, ఎం.చాందిని, జి.జయశ్రీ, ఎ.సహస్రి, పి.వర్షిత, కె.ధరణి బృందం ఎలా ఎలా తెలుపను, గుండె ఆగిపోతోంది, రంగు రంగు కళ్లజోడు, రండక రండక, డోలు బాజా, దారి చూడు తదితర గీతాలకు చక్కటి నృత్యప్రదర్శన గావించారు.

# అలరించిన సంగీత సమ్మేళనం



విజయనగరం: ప్రపంచ సంగీత దినోత్సవ సందర్భంగా గురజాడ కళాభారతిలో ఫ్రెండ్స్‌ఫైనార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 511వ సంగీత సభ జరిగింది. వాద్య సంగీత సమ్మేళం నిర్వహించారు. 14 మంది ప్రముఖ కళాకారుల నాదస్వరం, డోలు, వేణువు, వాయులీనంతో పాటు పాశ్చాత్య వాయిద్యాలతో కళాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సభకు వ్చేసిన ఆకాశవాణి ప్రొగ్రాం ఎగ్జిక్యూటర్(మ్యూజిక్) కె.వి.రావును సత్కరించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ తాళ, లయల సమన్వయంతో త్యాగరాజు సంగీతంలో చేసిన కృషిని వివరించారు. సంస్థ అధ్యక్షులు డి.సర్వేశ్వరరావు, సంస్థ నిర్వాహకులు ఎం.రవి. కె.ప్రకాష్, రాధికా మంగిపూడి, గుమ్ములూరి విశాలాక్షి తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా కళాకారులను, ప్రేక్షకులలను సంగీత విభావరి అలరించింది.

## మొదటి పేజీ తరువాయి

# 'దానం'కు గులాబీ కండువా

ఎక్కువయ్యాయి. దీంతో కొందరు నేతలు తమ దారులు తాము వెతుక్కునే పనిలో పడ్డారు. దీన్ని ఆసరాగా తీసుకున్న గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెంచారు. 2019 ఎన్నికల్లో తమకు గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ నుంచి భారీగా వలసలొస్తున్నాయి. ఇందులో భాగంగానే తొలుత దానం నాగేందర్‌ను టీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు.

కృష్ణమరాజ పట్నం పోర్టుతో సీఎం చంద్రబాబు బేరం కుదుర్చుకుని... ఇప్పుడు దుగరాజపట్నం పోర్టు కావాలంటున్నారని తెలిపారు. సాక్షర భారత్ ప్రాజెక్టును కొత్త పథకంలో విలీనం చేసినందున.. కొత్త ప్రపోజల్స్ పెట్టమంటే.. పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 20వేల మంది ఉద్యోగాలు పోయాయన్నారు.

చంద్రబాబు నిజం మాట్లాడరు.. ఆయనకు ముని శాపం ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మానవహక్కులకు భంగం వాటిల్లుతోందని, వాటిని కాపాడతామని అన్నారు. చంద్రబాబుకు మానసిక పరిస్థితి బాగాలేదని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ.. చంద్రబాబు లాగా మామకు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కాలేదని, ప్రజల సహకారంతో కష్టపడి ప్రధాన మంత్రి అయ్యారని పేర్కొన్నారు.

# పార్లమెంట్ దేవాలయం లాటిది

విషయం ఎంపీలు గుర్తెరిగి ప్రవర్తించాలని, ఎన్నికల సమయంలో సభను అర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత సభ్యులందరిపై ఉందని పేర్కొన్నారు. ఎంపీలందరూ సభ రూల్స్ పాటించాలని, వెల్ లోపలికి వచ్చి అవాంతరం కలిగించి సభా మర్యాదలకు భంగం కలిగించడం మంచిది కాదన్నారు.

సభ్యుల చర్యల వల్ల గత బడ్జెట్ సమావేశంలో 127 గంటల సమయం వృథా అయిందని, 29 సార్లు సమావేశమైతే కేవలం 0.58 శాతం ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగిందని వెల్లడించారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహాజన్ పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రతిపక్ష, అధికార పక్షాలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని ఆమె ఎంపీలను కోరారు. మీడియా ప్రసారాలపై స్పీకర్ ఆగ్రహించారు. సభలో మంచి చర్చ జరిగినప్పుడు ప్రచారం చెయ్యరని, సభ్యుల మధ్య వాగ్వాదం జరిగితే పదేపదే ప్రసారం చేస్తారని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం

రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. భావితరాల కోసం సీఎం కష్టపడుతుంటే భాజపా నడ్డి విరుస్తోందని విమర్శించారు. ప్యాకేజీ అంటూ మోసపూరిత వాగ్దానాలతో కేంద్రం మోసం చేసిందని మండిపడ్డారు. ఉత్సాహం ఉత్తేజం చూస్తుంటే 2019లో రికార్డులు బద్దలు కాబోతున్నాయన్నారు.

# చంద్రబాబు ప్రజాక్షేత్రంలో భారీ మూల్యం చెల్లించక తప్పదు



విజయనగరం: 2014 ఎన్నికలలో ప్రజలను ఆశల పల్లకి ఎక్కించి, గద్దెనెక్కిన తర్వాత ప్రజలను నయవంచనకు గురి చేసిన ఘనత చంద్రబాబుదే అని, ప్రజాక్షేత్రంలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని శాసన మండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం తన నివాసంలో పలు వార్డులకు సంబంధించి బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబద్ధత, గౌరవమైన కుటుంబం, ప్రలోభాలకు లొంగని వారిని బూత్ కమిటీ సభ్యులుగా నియమించాలని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం ఒక గంటసేపు వార్డులలో నాయకులు, కార్యకర్తలు కష్టించి పని చేయాలన్నారు. తన 34 ఏళ్లు రాజకీయ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తన వెన్నంట ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తన శక్తి తన ఊపిరి అని అన్నారు. సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి ఈ స్థాయి ఎదుగుదలకు, తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలు నచ్చి నాయకులు కార్యకర్తలు ప్రజల ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చానన్నారు. చంద్రబాబు సర్కారులో గెలిచిన ప్రజాప్రతి నిధులు అందుబాటులోకి లేకపోవడం, దోచుకో దాచుకో పనిలో నిమగ్నమవడం ప్రజాపాల నను గాలికొదిలేయడం విచారకర మన్నారు. ప్రజలలో తమకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని మరింత పెరిగే విధంగా గౌరవం తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు.పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్పయాత్ర జులై 1వ తేదీన 2500 కిలోమీటర్లు మైలురాయి దాటిన నేపథ్యంలో విజయనగరం పట్టణంలో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించి నున్నామని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మహిళలు ఈ ర్యాలీలో పాల్గొని జగనన్నకు మద్దతుగా నిలవాలన్నారు. త్వరలోనే పార్టీ సీనియర్ సిటిజన్స్ కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, కౌన్సిలర్లు ఎస్.వి.వి రాజేష్, రాంపండు లు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బొద్దాన అప్పారావు, గుజ్జల నారాయణరావు, యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్,జి.వి రంగారావు అల్లు చాణక్య, రవిచంద్ర, రెడ్డి గురుమూర్తి,ఇప్పిలి శ్రీను,కుమ్మరిగుంట శ్రీనివాసరావు,కొసర నారాయణరావు, బండారు ఆనంద్,శ్రీమతి డి. పద్మావతి,జాడే తులసి రావు,సుమన్ శ్రీనివాస్ కొక్కిరి రాంబాబు, నరసింగరావు, ఇప్పిలి త్రినాథ్,కన్న రాజ,కప్పన, బొంతపల్లి మురళి తో పాటు ఆయా వార్డుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 24వ తేదీ నుండి సుబ్రహమణ్యమాల

విజయనగరం: స్థానిక పూల్‌బాగ్ సెంటర్‌లో ఉన్న లక్ష్మీగణపతి కాలనీ శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయంలో ఈ నెల 24వ తేదీ నుండి ఆడి కృత్తిక సుబ్రహ్మణ్య స్వామి మాల నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి వెంకటరమణ సిద్ధాంతి తెలిపారు.

శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతకరీత్యా కుజ, శని, రాహు, కేత గ్రహదోషాలు, కాలసర్పదోషాలు ఉన్నవారు స్వామి మాలవేసి దోషనివారణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయకమిటీ అధ్యక్షులు బేతా కృష్ణారావు, అర్చకులు ఇ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర చర్చ

- ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలనే తపనను ప్రతిబింభించిన డిఆర్‌సి
- నియోజకవర్గాల వారీగా నెలకొన్న సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రాధాన్యత
- తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, గృహాలు, పింఛన్లు మంజూరుపై ప్రత్యేక దృష్టి
- ఏజెన్సీలో డెంగ్యూ, మలేరియా మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు
- వుడా మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.చినరాజప్ప**




విశాఖపట్నం: నియోజకవర్గాల వారీగా నెలకొన్న పలు ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్.చినరాజప్ప ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి సిహెచ్.అయ్యన్నపాత్రుడు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర చర్చ జరిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలనే తపనను వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, గృహాలు, పింఛన్ల మంజూరు, వైద్యసేవల మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు.

వుడా పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధిపై సమాన దృష్టి సారిస్తే ప్రజలు విశాఖ నగరానికి తరలిరావడం తగ్గుతుందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వుడా ఉపాధ్యక్షుని కోరారు. దీనికి వుడా విసి పి.బసంత్‌కుమార్ స్పందిస్తూ ప్రాంతాల వారీగా వచ్చే ఆదాయాన్ని అదే ప్రాంతంలో 85శాతం వెచ్చించడం జరుగుతుందని తెలిపారు.

అనకాపల్లి- ఆనందపురం జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం రూ.600కోట్లు మంజూరు చేసినప్పటికి పనుల్లో ఏ మాత్రం పురోగతి లేదని విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి ఆరోపించారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ జి.సృజన స్పందిస్తూ భూసేకరణపై ఇప్పటివరకూ 41 అవార్డులు పాస్ చేసి సుమారు రూ.180కోట్లు డిపాజిట్ చేశామని, అందులో రూ.70కోట్లు చెల్లింపులు జరిపామని వివరించారు.


పనులు వేగవంతం చేసి త్వరలో ఈ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పిజివిఆర్.నాయుడు, పంచకర్ల రమేష్‌బాబు, పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యనారాయణ, వాసుపల్లి గణేష్‌కుమార్, వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరీ, కె.సర్వేశ్వరరావు, విష్ణుకుమార్‌రాజు తదితరులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



పార్వతీపురం : అధికారులు సమన్వయంతో ఫోకస్‌అప్రోచ్‌తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. శనివారం పార్వతీపురంలోని గిరిమిత్ర భవన్‌లో పార్వతీపురంలో డివిజన్ స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం డివిజన్‌లో అన్ని గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఎంపిడిఓలు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాలలో నూటికి నూరు శాతం మంచినీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితమై వివిధ రోగాలు సంభవించు అవకాశం వుందని నాణ్యమైన నీటిని సరఫరా చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతీ గ్రామంలో ప్రజల మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. డాక్టర్లు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. గిరిజనులు ఎక్కువగా వున్న పార్వతీపురం డివిజన్‌లోని అన్ని గ్రామాల్లోని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లు పనిచేయాలని ఆయన సూచించారు. ఇమ్యూనైజేషన్ నూటికి నూరు శాతం జరగాలని, గర్భిణీల ప్రసవాలను ఆసుపత్రులనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మలేరియా వ్యాధి సోకుండా చర్యలు చేపట్టాలని ఆయన డాక్టర్లును ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన సూచించారు. టి.బి. రోగులకు పౌష్టికాహారం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.500లు అందిస్తుందని, కొంతమంది టి.బి. రోగులకు బ్యాంకు ఖాతాలు లేనందున వారికి ఆర్థిక సహాయం అందడం లేదని, మండలాల వారీగా టి.బి. రోగుల జాబితాను మండలాభివృద్ధి అధికారులకు పంపించడం జరుగుతుందని, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని వారికి జిరో బ్యాలెన్స్ అకౌంట్‌లు ప్రారంభించి అకౌంట్ వివరాలను డిఎంఅండ్ హెచ్‌ఓకు పంపించాలని ఆయన సూచించారు. ఉపాధిహామీ పథకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని ఆయన సూచించారు. వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల అభివృద్ధికి తొడ్పడే పనులు చేపట్టాలని ఉపాధిహామీ పథకంతో గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యతనివ్వాలని ప్రతీ గ్రామంలో నూరుశాతం సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు నిర్మించాలని, ఎల్‌ఇడి లైట్లు ఏర్పాటు చేయాలని, ఊరూర పశుగ్రాస క్షేత్రాలు, వాటర్ టబ్స్, చెత్త నుండి సంపద కేంద్రాలు, ఎన్‌టిఆర్ జలసిరి క్రింద బోర్లు వేయాలని సూచించారు. జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ప్రతి గ్రామంలో బ్లాక్ ప్లాంటేషన్ చేసేందుకు స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వసతిగృహాలు, పాఠశాలలు, హౌసింగ్ కాలనీలు, రైతుల పొలం గట్లపైన ఎక్కడ అవకాశం వుంటే అక్కడ మొక్కలు నాటేందుకు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జెసి-2 సీతారామారావు, జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి బి.రాజగోపాల్, పిడి డిఆర్‌డిఎ సుబ్బారావు, పార్వతీపురం ఆర్డిఓ సుదర్శనదొర, ఇతర అధికారులు, ఎంపిడిఓలు, ఎపిఓలు, పంచాయతీరాజ్ ఎఇలు, పిహెచ్‌సి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004



వధువు కసిరెడ్డి వరలక్ష్మికి, వరుడు గంట తులసిదాస్‌కు శుక్రవారం వివాహం జరిగినది. మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు అమలు చేసిన చంద్రన్న పెళ్లి కానుకకు వధువు కసిరెడ్డి వరలక్ష్మి, వరుడు గంట తులసి దాస్ దరఖాస్తు చేసుకోవడమైనది. దరఖాస్తు మంజూరుకావటంతో ఆశీర్వాద్ కల్యాణమండపంకి చంద్రన్న పెళ్లి కానుక బహూకరించటానికి 37 వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ అయిన గంకల అప్పారావు మరియు కల్యాణ మిత్ర కె.రాజేశ్వరి వెళ్లి గంకల అప్పారావు చేతులమీదు గా చంద్రన్న పెళ్లి కానుకను వధూవరులకు అందజేశారు. ఈ సందర్భంగా గంకల అప్పారావు మాట్లాడుతూ చంద్రన్న పెళ్లి కానుక వలన ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందనిఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల వారు చాల సంతోషంగా ఉన్నారని ప్రజ లందరి తరుపున మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

### శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ నిర్వహించిన


# అంతర్జాతీయ ఒలింపిక్ రన్




పెద్దాపురం : అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 160 దేశాల ఒలింపిక్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిచోట ఒలింపిక్ దినోత్సవం జరుపుకున్నారు. అందులో భాగంగా శనివారం పెద్దాపురంలో గల ఇండియన్ రూట్స్, ఇంటర్నేషనల్ స్టేండర్స్ అన్న ఖ్యాతికి ధీటుగా శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామాలలో, పట్టణాలలో విద్యార్థులకు ఒలింపిక్ క్రీడలపై అవగాహన కల్పించి వారికి స్ఫూర్తిని కలుగజేయడం ముఖ్య ఉద్దేశ్యంగా ఈ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ రన్ మున్సిపల్ ఆఫీసు నుండి మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క ఒలింపిక్ రన్‌ను విజయవంతం చేశారు. ఈ రన్‌లో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సి.హెచ్. విజయ్ ప్రకాష్, పాఠశాల సిఓఓ., లెఫ్టినెంట్ కమాండర్ కె.యస్.రావు, వైస్ ప్రిన్సిపాల్ నీరా ప్రసాద్, పెద్దాపురం ఒలింపిక్ రన్ కన్వీనర్ మాకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర అధ్యయనం ద్వారా అధ్యాపకవృత్తిలో రాణింపు

### గీతం 'వర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్



విశాఖపట్నం : శాస్త్ర,విజ్ఞానంతో పాటు వివిధ రంగాలలో సమకాలీనంగా వస్తున్న మార్పులను నిరంతర అధ్యయనం ద్వారా ఆకళింపు చేసుకుని ముందుకు సాగినప్పుడే అధ్యాపక వృత్తిలో మెరుగైన భోధన, పరిశోధన ద్వారా రాణించవచ్చునని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సూచించారు. గీతం సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ సస్టైనబిలిటీ ఆధ్వర్యంలో నిర్వహించి ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ (ఎఫ్‌డిపి) కార్యక్రమం ముగింపు సభకు శినివారం ఆయన ముఖ్యఅతిధిగా హజరయ్యారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు భోధన, పరిశోధన, కన్సల్టెన్సీ, పరిపాలన అంశాలలో సమన్వయనంతో అవగాహన పెంచు కోవాలన్నారు.

వీటిలో ప్రతిది ఒకదానితో ఒకటి ముడి పడి ఉంటుందని తెలిపారు.వ్యక్తి గత ప్రగతి సాధించాలంటే నిరంతరం పరిశోధనా దృష్ఠితో అధ్యాపకులు ముందుకు సాగా లన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్‌లు అందజేశారు.గీతం సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ సస్టైన్‌బిలిటీ డైరక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాద్ రావు, స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక చికిత్సతో సంతానలేమి సమస్యలు దూరం



విశాఖపట్నం : ఆధునిక చికిత్సలతో సంతానలేమి సమస్యలకు దూరంగా వుండవచ్చని ఒయసిస్ సెంటర్ ఫర్ రీప్రొడక్టివ్ మెడిసిన్ కో ఫౌండర్ డాక్టర్ జి.దుర్గారావు తెలిపారు. శనివారం నగరంలో వాల్తేర్ అప్‌లాండ్స్ పరిధిలో గల కైలాసమెట్ట వద్ద గల ఒయాసిస్ 8వశాఖను మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ దుర్గారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 27.5 మిలియన్ దంపతులు సంతానలేమితో బాధపడుతున్నారని, మనదేశంలో 2.51కోట్ల మంది దంపతులు సంతానలేమితో బాధపడుతున్నట్లు ఇటీవల నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేలో తేలిందన్నారు. ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 10వేలమంది స్త్రీమూర్తులకు అమ్మతనం ప్రసాదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఎండి జి.కిరణ్, సీఈఓ సుధాకర్, జాదవ్, కృష్ణ చైతన్య, సుజాత, డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాలెంలో రెవెన్యూ గ్రామ సభలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం గౌరీ కల్యాణ మండపంలో 40, 41 వ వార్డులకు సంబందించి శనివారం రెవెన్యూ అధికారుల అధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో పలువురు సమర్పించిన అర్జీలను డిప్యూటీ తహశీల్ధార్ లత్స పాత్రుడు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన భూముల్లో జిరాయితీ సొంత భూములు కూడా ప్రభుత్వ భూములుగా నమోదియాయని అటువంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అధికార యంత్రంగం నేరుగా గ్రామాలకు వెళ్లి సమస్యలు పరిష్కరించేవిధంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . ఈ నెల 23 వ తేది నుంచి ప్రారంభమైన ఈ సదస్సులు జూలై 2 తేది వరకు వార్డు ల వారీగా నిర్వహిస్తామని ప్రజలు ఇ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని సూచించారు . కార్యక్రమంలో ఆర్ .ఐ భాగ్యలక్ష్మి , సర్వేయర్ లీలా, వి.ఆర్ .ఓ జ్యోతీ ప్రియంకా , రామనాయుడు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

# పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

## పాడిరైతులకు ఏరువాక బోనస్ 2.10కోట్లు విడుదల



అచ్యుతాపురం పాడిరైతులకు హెరిటేజ్ డెయిరీ అండగా వుంటుందని అచ్యుతాపురం శాఖా డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. లోవపాలెం గ్రామానికి చెందిన పాడిరైతు సిహెచ్.దేముడు ఆవు మృతి చెందడంతో దేముడుకు రూ.35,000లు మేనేజర్ శేషు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులకు హెరిటేజ్ డెయిరీ ఏరువాక బోనస్ 2.10 కోట్లు విడుదల చేసిందన్నారు. అచ్యుతాపురం శాఖా పరిధిల 135 గ్రామాల్లో పాలు సేకరిస్తున్నామని, డెయిరీ ట్రస్టులో 2322 మంది పాడిరైతులు సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. సభ్యత్వం ఉన్న పాడిరైతులకు పశువుల దాణాలో సబ్సిడీ ఇన్స్యూరెన్స్ వర్తిస్తాయన్నారు. పాడిరైతుల పిల్లలలో 10వతరగతిలో 90శాతం పైబడి మార్కులు సాధించిన వారికి రూ.2వేలు స్కాలర్‌షిప్ డెయిరీ ఇస్తుందని, అన్ని డెయిరీల కంటే అత్యధిక రేటు ఇస్తూ రైతుల అభివృద్ధికి పాటు పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజు, ఏజెంటు రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో ప్రత్యేక హోదాకై

# 160 కి.మీ. యూత్ మార్చ్

### కె.డి.పేట నుండి పాండ్రంగి వరకు - ఈ నెల 25 నుండి జూలై 4 వరకు




విశాఖపట్నంః "రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ జ్యోతి, తెలుగుజాతి ముద్దుబిడ్డ "అల్లూరి సీతారామరాజు" 121వ జయంతి (జూలై 4న) సందర్భంగా DYFI, SFI యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 2018 జూన్ 25 నుండి జూలై 4 వరకు (10 రోజులు) " కృష్ణదేవిపేట నుండి పాండ్రంగి" వరకు సుమారు 160 కి.మీ. పాదయాత్రను నిర్వహిస్తున్నామని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.వి. వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ యూత్‌మార్చ్ పోస్టర్‌ను శనివారం సీతమ్మధారలోని అల్లూరి విగ్రహం వద్ద సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, లిండి విద్యా సంస్థల చైర్మన్ శ్రీపి.మధుసూధనరావు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు.

అల్లూరి స్ఫూర్తితో యువత, విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే రాష్ట్రానికి "ప్రత్యేక హోదా" అవశ్యమనే చైతన్యయువత పాదయాత్రను చేపడుతున్నారని నగర అధ్యక్షుడు యు.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. దీనితో పాటు విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వంలో చలనం తీసుకొచ్చేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నాం. దీనిలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

విభజన చట్టంలో హామీలైన 11 కేంద్ర విద్యాలయాలు వస్తేనే మన విద్యార్థులకు ఉన్నత విద్య అందుతుంది. ఈ విషయంలో గత 4 ఏళ్లుగా విద్యార్థి లోకానికి తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే హోదా ద్వారా వచ్చే పరిశ్రమల్లో వేలాది ఉద్యోగాలు మన యువత, నిరుద్యోగులకు వస్తాయి. కానీ నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు ఉపాధిలేక వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని అలాగే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీగా 1.42 లక్షల ఉద్యోగాల భర్తీని కూడా చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తానని చెప్పి గత 4 ఏళ్లుగా ఊరిస్తున్నారే కానీ నేటికీ ఇవ్వలేదు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు అనేక కుట్రలు చేస్తున్నారు. వీటన్నింటిపై యువత, విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చి పోరాట రూపాన్నిచ్చేందుకు ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నాం.

బ్రిటీష్ దోపిడీ పాలనపై ప్రజలను చైతన్యం చేసి తిరుగుబావుటా ఎగురవేసిన ధీరుడు మన అల్లూరి. ఆయన త్యాగ నిరతి, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకమని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు ఎల్.జే. నాయుడు పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితో హోదాకై మరో స్వాతంత్ర్య పోరాటాన్ని నేటి యువత, విద్యార్థులు నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని తెలియజేస్తూ వారిలో చైతన్యం తీసుకురావడం కోసం ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్య, విభజన చట్టంలోని అంశాలు అమలు, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, వెనుకబడిన ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, వాటి ఆవశ్యకతను వివరిస్తూ సాగే ఈ యాత్ర ఎంతో చైతన్యపూర్వకంగా నిర్వహిస్తున్నాం. అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.వి.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.నాయుడు, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు యు.ఎస్.ఎన్.రాజు, పృధ్వీ, వి.కృష్ణారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు నాయుడు, చిన్నారి, కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖజిల్లాల జాగృతి సహకారసంస్థ ముందుకు దూసుకెళుతుంది

### మేనేజర్ రామకృష్ణ



సబ్బవరం: మండల కేంద్రంలో ఉన్న జాగృతి సహకార సంస్థ మీటింగ్ హాలులో శనివారం 23వ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ముందుగా నాబార్డు అధికారి ఎస్.శ్రీనువాసరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నాబార్డు అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాగృతి సంస్థ మేనేజరు కె.రామకృష్ణ మాట్లాడుతూ 1995లో ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల చట్టం పరిధిలో విశాఖ జిల్లాలో ప్రప్రధమ సొసైటీగా రిజిష్టరు కాబడిందని, స్వయం ప్రతిపత్తితో స్వావలంబన దిశగా పయనిస్తూ నేటికి 23 సంవత్సరముల కాలాన్ని పూర్తి చేసుకున్నదని తెలిపారు. 12మంది సభ్యులతో సబ్బవరం, పరవాడ, కె.కోటపాడు మండలంలో ఏర్పడిందన్నారు. నేడు చోడవరం, పెందుర్తి మండలంలో విస్తరించి 140 గ్రామాల్లో 232 కేంద్రాల్లో 14,993 మంది సభ్యులతో 1821 కోట్ల టర్నోవర్ పూర్తి చేసిందన్నారు. ఆర్థిక లావాదేవీల గురించి సభ్యులకు వివరించారు. అనంతరం జాగృతి సహకార సంస్థ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ప్రెసిడెంట్‌గా బలిరెడ్డి సరోజ, వైస్ ప్రెసిడెంట్‌గా నంబారు సూర్య నారాయణ, డైరెక్టర్‌లుగా కోట్ని అవమృతల్లి నాయుుడు, మారేడిపూడి అబద్ధం ఎన్ను కున్నారు. బ్యాంక్ మేనేజర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బి.వి.రామ్ మోహన్‌శర్మ, హార్టికల్చర్ అధికారి జి.రాధిక, కె.రాజమ్మ, జాగృతి బ్యాంక్ సిబ్బంది, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RAMANUJAN & RAMAN
Dwarakanagar- Gopalapatnam-Sujathanagar
98850 80592
OFFERS COACHING for
IIT - NEET - BITSAT

డాక్యుమెంట్ పడిపోయినది
నారప్పరెడ్డి రామకృష్ణ,
S/o. (లేటు) నారప్పరెడ్డి
మధుసూదనరావు
అను నేను ఈనెల 5వతేదీన
కాంప్లెక్స్ నుంచి ఎంవీపీ కంటి
ఆసుపత్రి వైపు వెళ్తుండగా
డాక్యుమెంట్ పడిపోయినది.
Document No
3607/1984
ఎవరికైనా దొరికిన యెడల ఈ
క్రింది అడ్రస్‌కు
తెలియజేయవలెను.
Door No:8-3-17
Plot No:15,
Palace Layout,
PeddaWaltair,
VSP-530017.
Cell No:7995591359

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM**

**O.S.No. 81/2009**

**Between:-**

**Sri Tarlada Venkata Ramana and another.**

**...Petitioners**

**And:-**

**Sri Tarlada Appala Suryanarayana and 2 others.,**

**...Respondents.**

**NOTICE TO THE 2nd & 3rd RESPONDENTS**

**R 2 :- Smt. Tarlada Seethamma, W/o. late Appala Suryanarayana, R/o.Konda Dadi, Billalavalasa P.O., Garividi Mandal, Vizianagaram District.**

**R3 :- Smt. Lakkoji Sowgandhi Pushpa Latha, W/o. Subrahmanyam, R/o Naga Srinivasa House, Near T.D.P.Kalyana Mandapam, Main Road, Tadepalligudem, West Godavari District.**

Please take notice that the above matter stands posted to **29-06-2018** for the appearance of the 2nd & 3rd defendants before the Honourable Court of the Senior Civil Judge at Vizianagaram by **10.30 a.m.** If you fail to appear before the said Honourable court by **10.30 a.m.,** on **29-06-2018** in person or through an advocate, the above matter will be decided exparte in your absence.

**G.Rama Mohana Rao**
**Advocate for the petitioner/Plaintiff**

# పంపిణీకి సిద్ధం అయిన పాఠ్య పుస్తకాలు

యానాం : వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు 53 వేల పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంచేసామని ప్రాంతీయ విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్ తెలిపారు. ప్రభుత్వ, ప్రాథమిక, ప్రైమరీ పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు ఈ నెల 25 నుండి పుస్తకాలు పంపిణీచేయనున్నామన్నారు. 650 టెక్స్ట్‌బుక్స్, ఇంగ్లీష్‌మీడియం, 612 ఆంధ్రప్రదేశ్ నుండి ప్రైమరీ టెక్స్‌ట్ బుక్స్ రావలసియున్నాదన్నారు. వచ్చిన పుస్తకాలను ఆయా పాఠశాలవారీగా విద్యార్థులకు పంపిణీ చేయనున్నామన్నారు. ఎండల తీవ్రత కారణంగా పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో సిలబస్ కోర్సులో బోధనలో ఆలస్యం అవుతుందన్నారు. సోమవారం నుండి పాఠశాలలకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా హాజరై పుస్తకాలు తీసుకోవాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంపిణీ ప్రక్రియను నిర్వహించనున్నారన్నారు.

# రెవిన్యూ సదస్సులను వినియోగించుకోండి

## తహశీల్దార్ మల్లేశ్వరరావు



పరవాడ: భూసమస్యలు పరిష్కరము కోసము గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులును సద్వినియోగము చేసుకోవాలని పరవాడ తహశీల్దార్ పివియస్ మల్లేశ్వరరావు అన్నారు. శనివారము అయన భరణికం రెవిన్యూ సదస్సులో మాట్లడుతూ వెబ్ ల్యాండ్ నమోదు కాని, పట్టాదారుపాసు పుస్తకాలు పొందని రైతులు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భరణికం సర్పంచ్ బొండా తాతారావు, మండల టిడిపి అద్యక్షులు బొండా సన్నిదేముడు, భరణికం విఆర్వో బి.హెచ్ .తులసిరావు తథితర్లు పాల్గొన్నారు.

# 3వ రోజకు చేరిన కార్మికుల సమ్మె

## సమ్మెను విచ్ఛినం చేయడానికి యాజమాన్యం ప్రయత్నం

## కార్మికల ఆరోపణ

యానాం : నూతనవేతన ఒప్పందం అమలకు కార్మికులుచేస్తున్న సమ్మె 3వ రోజుకు చేరుకుంది. సమ్మెను విచ్ఛినం చేయడానికి రైస్ మిల్లుల యాజమాన్యం ఇతర ప్రాంతాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి పనిచేయించేందుకు ప్రయత్నిస్తున్నారని యానాం రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరోపించారు. నూతన వేతన ఒప్పందం త్వరతగతిన అమలుచేసి రైస్ మిల్లు పనులు పునరుద్దరించుకుంటే సక్రమంగా ఉంటాదని లేదంటే వలస కార్మికులతో పనిచేయిస్తే ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ఇంత ఎంత మాత్రం తగదన్నారు. ఈ విషయంపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు కార్మికశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రవర్మన్ చర్చలు చేపట్టి సమ్మె శాంతియుతంగా జరిగేందుకు చర్చలు ఫలప్రదం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడితే దీనికి యాజమాన్యమే బాధ్యతవహించాలని కార్మికులు అన్నారు. చర్చలు జరిగినప్పుడు యాజమాన్యం వ్యవహరించిన మొండివైఖరి వల్లనే సమ్మెచేయవలసి వచ్చిందన్నారు. దీనికి వారే కారకులన్నారు. నూతన వేతన ఒప్పందం జరగకపోతే ఈ ఆందోళన రాష్ట్రస్థాయికి చేరుకుంటుందని వారు హెచ్చరించారు. ఈ వ్యహారంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు, ముఖ్యమంత్రి వి. నారాయణసామికి, కార్మికశాఖ కమీషనర్ వైఎల్ఎన్ రెడ్డికి ఫిర్యాదుచేయనున్నట్లు వారు తెలిపారు.

# ప్రజా సంకల్పయాత్రను విజయవంతం చేయండి : పినిపే



అమలాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లాలో చేపడుతున్న ప్రజా సంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి స్వగృహం వద్ద పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశ్వరూప్ మాట్లాడుతూ ఈ నెల 25న బోడసకుర్రు, పేరూరు మీదుగా అమలాపురం చేరుకుంటుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4గంటల సమయంలో అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద బహిరంగ సభలో జగన్ ప్రసంగిస్తారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విశ్వరూప్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, పార్టీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మట్టపర్తి మురళీకృష్ణ, మద్దింశెట్టి ప్రసాద్, కుడుపూడి బాబు, ఇలకోటి రాంబాబు, కముజు రమణ, గనిశెట్టి రమణలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గాడిమొగ ఆసుపత్రిలో వైద్యున్ని నియమించాలి

తాళ్లరేవు: సముద్ర తీరప్రాంతమైన గాడిమొగ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుని నియమించాలని గాడిమొగ ఎంపిటీసి సభ్యురాలు సంగాడి చిన ధనలక్ష్మీ గ్రామస్తులు సంగాడి ధర్మారావులు, అమలాపురం పార్లమెంట్ సభ్యుడు పి. రవింద్రబాబుకి వినితిపత్రం సమర్పించారు. గాడిమొగ ఆసుపత్రిలో 20 రోజులగా వైద్యుడు లేకపోవడంతో ప్రజలకు వైద్య సదుపాయం అందడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. దీనిపై ఎంపి పి. రవీంద్రబాబు స్పందిస్తు త్వరలోనే వైద్యుని నియమించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారన్నారు. అలాగే మందులు అందుబాటులో ఉండేలా కృషిచేస్తానని తెలిపారన్నారు.

# నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరు జిల్లా సాయి నేత్రాలయం గ్రామానికి చెందిన డి.వెంకటేశ్వర్లు రూ.1,00,000/ విరాళమును పిఆర్వో తులా.రాముడుకు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జూన్ 6వ తేదీన అన్నదానం జరిపించాలని కోరారు.

## కాంగ్రెస్‌కు యేడిద రాజీనామా

అమలాపురం : జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు యేడిద శ్రీను కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యునిగా వ్యవహరిస్తున్న శ్రీను తన రాజీనామా లేఖను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీకి అందచేసారు. ఇంతవరకూ కాంగ్రెస్‌లో తనను ప్రోత్సాహించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24న జనసేన పార్టీలో చేరుతున్నట్లు ఆయన చెప్పారు.

## నిబంధనలకు విరుద్ధంగా

# అప్పన్న లడ్డూలు అమ్మకాలు



*అక్రమంగా తరలిస్తున్న అప్పన్న లాడ్డూలు*

విశాఖపట్నం: సింహాచలం శ్రీ సింహాద్రి నాథుని ప్రసాదాల అమ్మకాలలో భారీగా అవినీతి జరుగుతుంది అనడానికి మరో నిదర్శనం శనివారం ఒక బ్యాంక్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి 90 అప్పన్న లాడూలను ఎటువంటి టికెట్ గాని పై అధికారుల నుండి పర్మిషన్ ఉత్తరం గాని లేకుండా ఎదేచ్ఛగా బయటకు తీసుకువస్తూ సెక్యూరిటీ సిబ్బందికి దొరికిపోవడంతో మరోసారి ప్రసాదాల విక్రయాలలో భారీ అవినీతి జరుగుతుందని తెలుస్తుందని. ఇందుకు ప్రధానకారణం ఉన్నతాధికారులు వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన కొందరు ఎదేచ్ఛగ ప్రవర్తిస్తూ నిబందనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తూ అప్పన్న ఖజానాకు గండి కొడుతున్నారు. 1700 లడ్డులు లెక్కల్లో లేవని అవినీతి జరిగిందని అధికారిని రిపోర్టులో తేల్చినా కంటితుడుపుగా వారితో డబ్బులు కట్టించి దోషులను వాదిలేసారు. మరలా శనివారం లడ్డూలు బయటకి తరలిపోవడానికి కారణం పైఅధికారుల ఉదాసీనతే కారణం ఇప్పటికైనా అధికారులు లోతుగా విచారణజరిపి దోషులను బయటకిలాగి ప్రక్షాళన చేయలని భక్తులు కోరుకుంటున్నారు.



*తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండలం చింతపల్లి వద్ద ప్రతి పక్షనేత వైఎస్ జగన్ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఒలింపిక్ రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు*

# ప్రధమ హాస్పిటల్‌లో "ఆర్థోపెడిక్ చాంబర్" ప్రారంభం



విశాఖపట్నం: వెంకోజిపాలెంలో గల ప్రధమ హాస్పటల్ నందు 'ఆర్థోపెడిక్ ఛాంబర్'ను మాజీ ఎంపి సబ్బం హరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన వైద్యబృందం కలిగిన ప్రధమ హాస్పిటల్ ఆర్థోపిడిక్ సంబంధిత అన్ని సమస్యలకు మెరుగైన చికిత్స చేయుటకు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆర్థోపెడిక్ చాంబర్‌ను ఏర్పాటుచేసినందుకు హాస్పిటల్ వర్గాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ విభాగం కన్సల్‌టెంట్ డాక్టర్ ఎ. హనుతేజ మాట్లాడుతూ కీళ్ళ నొప్పులు ప్రారంభ దశలో ఉంటే మందులు, ఫిజియో థెరఫీతో తగ్గించుకోవచ్చని, పూర్తిగా కార్టిలేజ్ అరిగిపోతే కొత్త కీలు అమర్చడం తప్పదని సాధారణంగా వందలో నలభైమందికి ఆపరేషన్ అవసరమవుతుందని తెలిపారు. ఆధునిక వైద్యం అందుబాటులోకి రావడంతో మెరుగైన చికిత్సలున్నాయన్నారు. ప్రారంభదశలోనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటూ సరైన జాగ్రత్తలు పాటిస్తే కీళ్ళు అరిగే ప్రక్రియను వాయిదావేయవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధమ ఆసుపత్రి చైర్‌పర్సన్ డాక్టర్ ఆర్. శశిప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడాలేనంతగా అత్యాధునిక వైద్య పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని అనుభవజ్ఞులైన వైద్యలు అన్నివేళలా అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడ సిజిహెచ్ఎస్, ఇహెచ్ఎస్, ఎన్‌టీఆర్ వైద్య సేవా, డిఎంఇ, డబ్ల్యూజెఎస్, ఎఆర్, హెపిసిఎల్ మరియు అన్ని ప్రముఖ కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నవారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని అన్నారు.

ఈ ప్రారంభోత్సవంలో ప్రధమ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు, డైరెక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# జూనియర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా పోతంశెట్టి



రావులపాలెం: గ్రామ విద్యా కమిటీ చైర్మన్‌గా కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న తనను డిగ్రీ, జూనియర్ కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎన్నుకోవడంతో తనకు విద్యార్థులపై మరింత బాధ్యత పెంచిందని పోతంశెట్టి కనికిరెడ్డి అన్నారు. స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గవర్నమెంటు డిగ్రి, జూనియర్ కళాశాలల అభివృద్ధి కమిటీ ఎన్నుకున్నారు. కమిటీకి చైర్మన్‌గా రాజపురస్కార అవార్డు గ్రహీత, గ్రామ విద్యాకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డిని, సెక్రటరిగా కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, ఇతర డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి మాట్లాడుతూ తాను నిరంతరం విద్యార్థుల ప్రగతికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్దులకు చదువుతోపాటు మానిసీకోల్లాసానికి వ్యాయామం, క్రీడలు వంటివి నేర్పించి వారిని మరింత ప్రగతిలోకి తీసుకువెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

అనంతరం చైర్మన్‌గా ఎన్నికైన కనికిరెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గాడి ఝాన్సీ, దేవర వెంకాయమ్మ, నెక్కంటి వెంకన్న, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, కాకుమళ్ళ తాతారావు, జక్కంపూడి వెంకటస్వామి, మన్యం పర్వత వర్ధనరావు, చిలువూరి సతీష్‌రాజు, గొలుగూరి సోమిరెడ్డి, కర్రి శ్యామ సుందరరెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, కొవ్వూరి వెంకటరెడ్డి, గుర్రాల నాగ భూషణం, గాడి క్రిష్టాఫర్, పెచ్చెట్టి చిన్నారావు, కె.వి.రామిరెడ్డి, చిలువూరి వివి సత్యనారాయణరాజు, కోట సోమేశ్వరరావు, పోతుమూడి సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్సు మేళాకు విశేష స్పందన



మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో శనివారం నిర్వహించిన ఎల్ఎల్ఆర్ మేళాకు విశేష స్పందన లభించింది. ఎల్ఎల్ఆర్ పరీక్షకు రిజిస్టేషన్ చేయించుకొనేందుకు స్థానిక మీసేవా (సీఎస్‌సీ)కేంద్రానికి అభ్యర్థులు భారీగా హాజరయ్యారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్ధులకు అనకాపల్లి ఆర్టీఓ ఖాన్, ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, ఎంపీడీఓ ఎం.ఉదయశ్రీ, అనకాపల్లి రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా దృవీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఆర్టీఓ ఖాన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు డ్రైవింగ్ లైసెన్సులు అందించేందుకు వారం రోజుల పాటు అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ పి.శివరామగోపాల్, సహాయ రవాణా శాఖ ఇనెస్పెక్టర్‌లు సృజన, అమృతకుమారి, సీఎస్‌సీ కేంద్రం నిర్వాహకులు అనిమిరెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపండ్లతో గాయత్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమలాపురం : వేద మాత గాయత్రీదేవి అమ్మవారి జన్మదినం సందర్భంగా ఒక వెయ్యి నూట ఎనిమిది మామిడి పండ్లతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విశిష్ట కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని గీతా మందిరం వేదికగా నిలిచింది. స్థానిక ఎర్రవంతెన సమీపంలోని గీతా మందిరంగా పిలవబడే శ్రీ వేద మాత గాయత్రి దివ్య భవ్య సాధనా మందిరంలో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుంచి వేలాదిగా భక్తులు ఈ వేడుకలలో పాల్గొని అమ్మవారిని దర్శించి తరించారు. ఈ సందర్భంగా మందిరం నిర్వాహకులు ఆకుల బాబి దంపతులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఈ మందిరంలో పూజ్య గురువర్యులు రామానందస్వామి వారి నేతృత్వంలో ప్రతీ నిత్యం గాయత్రీ యజ్ఞం నిరాటంకంగా కొనసాగుతుందని తెలిపారు. ఇటీవల స్వామివారి పరమపదించినప్పటికీ వారి ఆశీస్సులు, అమ్మవారి కరుణా కటాక్షణలు, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాలను యథావిధిగా తాము నిర్వహించగలగుతున్నామని అన్నారు. గతంలో అమ్మవారి జన్మదిన వేడుకను 108 మామిడి పండ్లతో నిర్వహించేవారమని, అది ఈ రోజు 1108 మామిడిపండ్ల వరకూచేరిందని, భవిష్యత్‌లో ఈ సంఖ్య మరింతగా పెరుగుతూ ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మందిరంలో ప్రతీ నిత్యం విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం, ప్రతీ వారం భక్తులకు భోజన సదుపాయాలు, ఉచిత హెూమియో మందుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గో శాలను కూడా ఈ మందిరంలో నిర్వహిస్తున్నామన్నారు. పూజ్య గురువర్యులు రామానంద స్వామివారు కోనసీమ వ్యాప్తంగా అమ్మవారి 24 పీఠాలను స్థాపించాలనే ఆశయంతో ఉండేవారని, ఇప్పటికి తొమ్మిది పీఠాలను స్థాపించడం జరిగిందన్నారు. స్వామివారి ఆశయాల సాధనే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామని ఆకుల బాబి తెలిపారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రాగా చెయ్యాలి

## మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాస రావు







విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చెయ్యాలి అని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. శనివారం విశాఖ జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యవంలో విశాఖ సాగర తీరంలో జరిగిన ఒలింపిక్ పరుగును అయన ప్రాంరంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ క్రీడల వేదికలపై ఉత్తమ ఫలితాలు, పతకాలు సాధించిన విద్యార్థులకు, వారు చదువుతున్న విద్య తరగతుల్లో మార్కుల్లో మంచి వెయిటేజ్ ఇస్తామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీల్లో మంచి ఫలితాలు సాధించిన ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు పి వి సింధు, కిడాంబి శ్రీకాంత్‌లకు ముఖ్యమంత్రే నేరుగా స్వాగతం పలికి, మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ క్రీడల పోటీల నిర్వహణ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబుదేనన్నారు. విశాఖలో అగనంపుడి దగ్గర 150 ఎకరాల్లో గచ్చిబౌలికి మించిన స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. దాదాపు లక్ష మంది ప్రజానీకంతో ఒలింపిక్ డే పరుగును నిర్వహించి, రికార్డు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతీ విద్యా సంస్థ ఒక క్రీడలో విద్యార్థులంతా తప్పని సరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**టోక్యో ఒలింపిక్స్‌లో విశాఖ నుంచి ప్రాతినిధ్యం ఉండాలి**
**ఎంపీ డాక్టర్ కె. హరిబాబు**

విశాఖ కేంద్రంగా రాష్ట్ర ఒలింపిక్ సంఘం విశాఖలో పరుగు నిర్వహించడం అభినందనీయమని, దీన్ని స్ఫూర్తిగా 2020లో టోక్యో ( జపాన్ )లో జరిగే ఒలింపిక్ క్రీడల పోటీల్లో విశాఖ నుంచి కనీసం ఒక్క క్రీడాకారులు ( యువతి లేదా యువకుడు) ప్రాతినిధ్యం వహించి, మంచి స్ఫూర్తిని చాటేవిధంగా యువతను తయారు చెయ్యవలసిందిగా విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు డాక్టర్ కె. హరిబాబు పిలుపునిచ్చారు.

**ప్రపంచ బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించాలి**
**ఏపీ ఒలింపిక్ సంఘం**

ఆసియా క్రీడల్లో చెడుగుడు / కబడ్డీ ప్రవేశ పెట్టడానికి కీలక పాత్ర వహించిన ఘనత రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావుకే దక్కుతుందని, ఆంధ్ర ప్రదేశ్ ఒలింపిక్ సంఘం ప్రతినిధులు గణపతి రావు కొనియాడారు. గతంలోనే విశాఖ కేంద్రంగా ఎన్నో మార్లు చెడుగుడు పోటీలను నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించిన గంటా అభినందనీయులన్నారు. ఇదే స్ఫూర్తిగా విశాఖ సాగర తీరం లోనే ప్రపంచ బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఏయూలో క్రీడలకీ అత్యుత్తమ ప్రాధానత ఇస్తున్నాం**
**ఏ యూ వీసీ నాగేశ్వర రావు**

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఆంధ్ర విశ్వా కళాపరిషత్ ఉప కులపతి డాక్టర్ జి. నాగేశ్వర రావు తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు అంతర్జాతీయ, జాతీయ, జోనల్ స్థాయి, విశ్వవిద్యాలయం స్థాయి, పోటీల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వెయిటేజ్ మార్కులు అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఒకే విద్య సంవత్సరంలో ఐదు ఈవెంట్లను ( మూడు ఆలిండియా ఈవెంట్స్, రెండు సౌత్ ఇండియా క్రీడల ఈవెంట్లను ) నిర్వహించడం 92 ఏళ్ళ ఆంధ్ర యూనివర్సిటీ చరిత్రలో ఇదే ప్రధమం అన్నారు.




**ప్రపంచ వ్యాప్తంగా క్రీడల స్ఫూర్తి**
**జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు**

ప్రపంచంలో గుర్తింపు పొందిన 195 దేశాలకుగానూ, ఈ రోజు 186 దేశాల్లో జూన్ 23న ఒలింపిక్ పరుగును నిర్వహిస్తున్నారని జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టి. హర్ష వర్ధన్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఒలింపిక్ సంఘం తరపున, విశాఖనగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఒలింపిక్ పరుగు నిర్వహిస్తున్నట్టు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఒలింపిక్ క్రీడా స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకువెళ్ళానని రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షులు టి. హర్షవర్ధన్ పిలుపునిచ్చారు.


ఈ పరుగు స్థానిక రామకృష్ణ బీచ్ వద్ద గల భవతారిణీ కాళీమాత ఆలయం నుంచి వుడా పార్కు వరకూ సాగుతుందన్నారు. ఈ పరుగులో జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు, విద్యాలయాలు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు ఐదు వేల మంది పాల్గొన్నారు. ఈ పరుగును నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారని, బాలురు, బాలికలు, పురుషులు, మహిళకు వేర్వేరుగా ఉంటాయని వివరించారు. ప్రతీ విభాగంలోనూ మొదటి, ద్వితీయ, స్థానం పొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు.

ఈ ప్రారంభ సమావేశంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు ఆడారి కిషోర్ కుమార్, రాష్ట్ర ఒలింపిక్ సంఘం ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, లలిత్ కుమార్, విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు బసంత్ కుమార్, మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ హరినారాయణన్, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ క్రీడా విభాగాధిపతి డాక్టర్ ఎన్. విజయ్ మోహన్ , జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జాన్ గెలియెట్, ఇతర క్రీడా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# విశాఖ.. మా అమ్మమ్మ ఊరు: కార్తీ




విశాఖపట్నం : విశాఖతో తనకు మరచిపోలేని అనుబంధం ఉందని హీరో సూర్య అన్నారు. ఆయన నిర్మించిన చిత్రం చినబాబు. కార్తీ కథానాయకుడిగా నటించారు. సాయేషా సైగల్ కథానాయిక. సత్యరాజ్ ప్రధాన పాత్ర పోషించారు. పాండిరాజ్ దర్శకుడు. పుట్టించేవాడు దేవుడైతే.. పండించేవాడూ దేవుడే. నువ్వు రైతువైతే కాలర్ ఎగరేసుకు తిరుగు అంతే అంటూ ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన లభించింది. శనివారం సాయంత్రం ఈ చిత్రం ఆడియోను విశాఖలో విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సూర్య, కార్తీ, సత్యరాజ్ తదితర చిత్ర బృందం విశాఖ చేరుకున్నారు. ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత గ్రీన్ పార్క్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరు కావడం విశేషం.

ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ.. తమ్ముడు కార్తీ హీరోగా నేను నిర్మాతగా వస్తున్న తొలి సినిమా చినబాబు. ఈ సినిమా పాటల్ని విశాఖలో విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఇక్కడి అభిమానుల, చిత్ర పరిశ్రమ ఆదరణ మాకు చాలా అవసరం. తమిళనాడుకు వెళ్లినా సరే మేం ఈ రాష్ట్రం గురించి మాట్లాడుకుంటుంటాం. ఒక చిత్ర పరిశ్రమ గురించే కాదు.. ఇక్కడ అన్ని పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం అభివృద్ధి కోసం అద్భుతమైన కృషి చేస్తున్నారు. ప్రత్యేక సందర్భాల్లో విశాఖ వస్తుంటాం. ఈ నగరంతో మర్చిపోలేని అనుబంధం ఉంది అని గుర్తు చేసుకున్నారు.

విశాఖ వచ్చి నాలుగేళ్లు అయ్యింది. అన్నయ్య అన్నట్లు ఇది మా అమ్మమ్మ ఊరు కోయంబత్తూరులా ఉంటుంది. ప్రజలు, వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ఎప్పుడూ ఇక్కడ టెన్షన్ చూడలేదు. ఓ సినిమా కోసం ఇక్కడ 15 రోజులు షుటింగ్ జరిగింది. అప్పటి నుంచి మా అమ్మమ్మ ఊరులాగే ఫీల్ అవుతుంటా. ఒకప్పుడు మా అమ్మమ్మ ఊరికి వెళ్లినప్పుడు ఆవులు ఉండేవి. కానీ గత పదేళ్లుగా అక్కడ ఆవులు లేవు, వర్షం రాలేదు, వ్యవసాయం చేయడం మానేశారు. అది చూసిన తర్వాత నేను దర్శకుడితో మాట్లాడాను. రైతుగా నటించాలని చెప్పా. అప్పుడు ఆయన కథ రాశారు. కష్టపడే రైతుగా కాదు, విజయవంతమైన రైతుగా ఉండాలి అన్నాను. ఈ కథలో బంధుత్వం గురించి మాట్లాడాం. ఇప్పుడు అందరూ బంధువులు లేకుండా ఉంటేనే బాగుంటుంది అనుకుంటున్నారు. కానీ అది నిజం కాదు. బంధాలు ఉంటేనే జీవితం సంతోషంగా ఉంటుంది. ఈ రోజు సాయంత్రం విడుదల కానున్న ఆడియోని విజయవంతం చేయాలని కోరుకుంటున్నా. సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది అని కార్తీ అన్నారు. అనంతరం గంటా మాట్లాడుతూ.. ఎలాంటి సినిమా చిత్రీకరణకైనా విశాఖపట్నం అత్యంత అనుకూలమైన ప్రదేశమన్నారు. చినబాబు సినిమా బృందానికి శుభాభినందనలు తెలిపారు.

---

# ఇండోనేషియా చేరుకున్న ఈస్ట్రన్ ఫ్లీట్ నావలు






విశాఖపట్నం: భారత నావికాదళపు ఈస్ట్రన్ ఫ్లీట్ నావలు ఐఎన్ఎస్ శక్తి, ఐఎన్ఎస్ కమోర్తా రేర్ అడ్మరల్ దినేష్ కె త్రిపాఠి నాయకత్వంలో మూడు రోజులు పర్యటనార్ధం ఇండోనేషియాలోని మకస్సరఎకు చేరుకున్నాయి. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఇరు నావలు కల్గి ఉన్న వసతులు, సాంకేతికతలు తదితరములు అధికారులు ఇండోనేషియా నావికా దళాలకు పరిచయం చేస్తారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల అధికారులు పలు అంశాలపై చర్చిస్తారు.

ఈ పర్యటన ఇరుదేశాల మధ్య నావికా సంబంధాలు మరింత బలపరచనున్నాయి.

---

# జయహో భారత్..

## పాకిస్థాన్‌పై 4-0తో ఘనవిజయం



బ్రెడా(నెదర్లాండ్స్): ప్రతిష్టాత్మక హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 4-0తో చిత్తుగా ఓడించి సత్తా చాటింది. మొదటి నుంచే దూకుడుగా ఆడుతూ వచ్చిన భారత్ 25వ నిమిషంలో తొలి గోల్ నమోదు చేసింది. సిమ్రన్‌జీత్ సింగ్ బంతిని పాస్ చేయగా రమణ్‌దీప్ సింగ్ దానిని గోల్‌గా మలిచి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాతి నుంచి హోరాహోరీగా ఆడిన భారత్.. మరో గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది.

కానీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో మరో పది నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందన్న సమయంలో దిల్‌ప్రీత్ సింగ్ గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. ఆ తర్వాత 57నిమిషంలో మన్‌దీప్ సింగ్, 59నిమిషంలో లలిత్ ఉపాధ్యాయ్ గోల్స్ చేయడంతో భారత్ 4-0తో పాకిస్థాన్‌పై ఘనవిజయం సాధించింది.

---

# కృష్ణా నదిలో నలుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతు

విజయవాడ : కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద ఘోర విషాదం నెలకొంది. నదిలో స్నానం కోసం దిగిన నలుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. కంచికచర్లలోని మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు పవిత్ర సంగమం వద్ద స్నానానికి వెళ్లారు. ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వద్ద తొలుత ఓ విద్యార్థి నీటిలోకి దిగి ప్రమాదవశాత్తు మునిగి కొట్టుకుపోతుండగా.. మరో ముగ్గురు కాపాడే ప్రయత్నంలో నీటిలోకి దూకారు. ఇటీవల గోదావరి నుంచి వరదనీరు కృష్ణా నదిలోకి రావడంతో నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో మొత్తం నలుగురు విద్యార్థులూ గల్లంతయ్యారు. వారితో వచ్చిన మరో విద్యార్థి స్థానికులకు ఇచ్చిన సమాచారం మేరకు గల్లంతైన విద్యార్థులు కంచికచర్లలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రవీణ్ (18), చైతన్య (18), శ్రీనాథ్ (19), రాజ్‌కుమార్ (19)గా పోలీసుల వద్ద సమాచారం ఉంది. అయితే, ఈ నలుగురు విద్యార్థులు మైలవరం, తిరువూరు, గుంటూరు, మరో విద్యార్థి విజయవాడ నగరానికి చెందినవారిగా గుర్తించారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, తదితర బృందాల సిబ్బందితో పాటు గత ఈతగాళ్లు, రంగంలోకి దిగాయి. కొన్ని స్పీడ్ బోట్లతో గాలింపు చర్యల్ని యుద్ధప్రాతిపదకన కొనసాగిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న కృష్ణా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ విజయ్ కృష్ణ, సంయుక్త కలెక్టర్ బాబూరావు, ఉన్నతాధికారులు ఘటనా స్థలికి చేరుకొన్నారు. కళాశాలకు ఈ రోజు విద్యార్థులు వచ్చారా? లేదా?, గల్లంతైన వారి వివరాల కోసం ఆరా తీస్తున్నారు. విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు జిల్లా యంత్రాంగం ప్రయత్నిస్తోంది.

**సీఎం చంద్రబాబు విచారం**

విద్యార్థులు గల్లంతైన విషయం సీఎం చంద్రబాబు దృష్టికి మీడియా ద్వారా వెళ్లగా.. దీనిపై ఆయన స్పందించారు. ఇంఛార్జి కలెక్టర్‌తో మాట్లాడారు. వారి ఆచూకీ తెలుసుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని రప్పించి ఆచూకీ కోసం ప్రయత్నించాలన్నారు. బాధిత కుటుంబాలను అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### జీవితంలో క్రీడలు కూడా
# భాగస్వామ్యం కావాలి



రాజోలు: విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల దృష్టి సారించాలని, క్రీడలు జీవితంలో భాగస్వామ్యం కావాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతి పక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఒలింపిక్ దినోత్సవ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో జరుగుతున్నా ప్రజా సంకల్ప యాత్ర జరుగుతున్న రాజోలు మండలంలో స్థానిక క్రీడా సంఘాలు నిర్వహించిన ఒలింపిక్ పరుగును జెండా ఊపి ఒలింపిక్ రన్‌ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల అవగాహన పెంచి, శారీరకంగా బలంగా తయారయ్యేలా చేయాలన్నారు. క్రీడలను కేవలం వ్యాయామం వరకే చెయ్యకుండా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో శనివారం ఒలింపిక్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు.

వైఎస్ జగన్ చింతపల్లి వద్ద ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు. తూర్పు గోదావరి జిల్లాలోని పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిలింనగర్‌లో శారదాపీఠ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ప్రత్యేక పూజలలో పాల్గొన్న పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి**



హైదరాబాద్: హైదరాబాద్ ఫిలింనగర్ నందు గల విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత ఫిలింనగర్ దైవ సన్నిధానం నందు 14వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా విచ్చేసి కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విశాఖ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారు.

ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి ఆశీస్సులు అందుకున్న ఫిలిం నగర్ దైవసన్నిధానం చైర్మన్ డా. మంచు మోహన్ బాబు దంపతులు.

# ఆరోగ్యానికి ప్రాధాన్యత అవసరం

**● ఆరోగ్యంగా ఉన్నా.. వైద్య పరీక్షలు తప్పని సరి ● హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జున రెడ్డి**



విశాఖ సిటీ : సమాజంలో ప్రతీ వ్యక్తి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రధానమని, ఎంతటి పని ఒత్తిడిలో ఉన్నా ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం ఎంతైనా అవసరమని హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏపీ జ్యుడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ విశాఖ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ప్రముఖ వైద్య శాల కళా ఆసుపత్రి ఆద్వర్యంలో వైద్య పరీక్షలను స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నగరంలో పేరు గాంచిన వైద్య రంగంలో పేరుగాంచిన సుమారు 50 మంది వైద్య నిపుణులచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, ఇసిజి పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పటికీ తప్పని సరిగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. ముఖ్య అతిధిగా ఆయనతోపాటు జిల్లా సెషన్స్ జడ్జి బిఎస్ భానుమతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన విర్వాహకులను అభినందించారు. సామాజిక సేవలో భాగంగా కళాఆసుపత్రి ఆధినేత డా. పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ జీవితంలో సంపాదనతో పాటు ఆరోగ్యమూ ప్రధానమని, దీనిని ప్రతీ సారి పరిరక్షించుకొని పరీక్ష నిర్వహించుకోవడం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రతీ మనిషీ తన నడవడికలో ఆరోగ్యం, వ్యాయామం తప్పనిసరి అని పేర్కొన్నారు.

అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం డా. పి.వి. రమణమూర్తి, డా. కళావతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జ్యుడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షషీరుద్దిన్ , కార్యదర్శి సిహెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యక్షుడు బి. ప్రసాద్, బాలకృష్ణ, వెంకటపతిరాజు, బాలశ్రీ, ప్రపూర్ణ, బి. సూర్యారావు, కళా ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# దళిత తేజాన్ని విజయవంతం చేయండి

- ప్రతీ నియోజకవర్గంలో ఎస్సీ నాయకులూ పాల్గొనాలి
- హెూం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప



విశాఖ సిటీః జూన్ 30వ తేదీన నెల్లూరులో జరగనున్న దళిత తేజాన్ని విజయవంతం చేయాలని హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప వివరించారు. శనివారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం ఉదయం 9.30 గంటలకు జరిగినది. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి, హెూం మంత్రి డా. నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ నెల్లూరులో జరగనున్న దళిత తేజాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో ప్రతీ నియోజకవర్గం నుండి ఎస్.సి. నాయకులు భాగస్వాములు కావాలని అన్నారు. విశాఖ నుండి వారిని తీసుకువెళ్లేందుకు ప్రత్యేకంగా బస్సులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సమన్వయ కమిటీ సమావేశంలో విశాఖపట్నానికి ప్రత్యేక రైల్వే జోన్ కావాలని, దాని అవసరాన్ని గుర్తిస్తూ ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకై తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులందరూ నిరాహర దీక్ష చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్పతోపాటు జిల్లా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు, జిల్లా అధ్యక్షుడు వాసుపల్లి గణేశ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ గణబాబు, కిడారి సర్వేస్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పట్టాభి, బుద్ధ నాగజగదీష్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాసరావు, వంగలపూడి అనిత, మాడుగుల ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. నజీర్, మాజీ మంత్రి ఆర్‌ఎస్‌డిపి అప్పలనరసింహరాజు, మత్సరాస మణికుమారి, మాజీ శాససభ్యుడు ఎస్.ఎ. రెహమాన్, గంటెల సుమన, రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

చదవండి
చదివించండి
విజయభాను


## మీ ఊరిని కూడా దత్తత తీసుకుంటా !

పశ్చిమగోదావరి: కౌలు రైతులకు రుణమాఫి అందడం లేదని మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. నిడదవోలు మండలం డి.ముప్పవరంలో రైతులతో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పొలంలో కష్టపడి పని చేసే కౌలు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. కాగా, గ్రామం దత్తత తీసుకోవడంపై ఓ రైతు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన లక్ష్మీనారాయణ.. శ్రీకాకుళం జిల్లాలోని సహలాలపుట్టుక గ్రామాన్ని దత్తత తీసుకున్నాను.. మీరు మందు తాగడం మానేస్తే మీ గ్రామాన్ని కూడా దత్తత తీసుకుంటానని అన్నారు.

### సీఎంఆర్ ఆధ్వర్యంలో
## ప్రతిభా పురస్కారాల ప్రదానం

**- విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు - సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ**



విశాఖపట్నం : విద్యార్థులు తమ దశ భవిష్యత్తును తీర్చిదిద్దవలసిందని సీఎంఆర్ అధినేత మవూరి వెంకట రమణ పేర్కొన్నారు. ఐఐటి మరియు నీట్ పరీక్షల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఈ పుస్కారాలను అందజేశారు. శనివారం విశాఖ సాగర తీరంలోగల విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మరియు సీఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సిఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ ఆధ్వర్యంలో నగదు బహుమతులను ఈ కింద పేర్కొన్న వారికి అందజేయడం జరిగిందని అన్నారు.

1) మావూరి శివకృష్ణ మనోహర్ (ఎఐఆర్) ఐఐటిలో 5వ ర్యాంక్ సాధించారు. అతనికి రూ. 25,000 నగదు బహుమతిని అంజేశారు. అలాగే 2 ) గత్తు సాయి అభిషేక్ ఐఐటిలో 31వ ర్యాంకు రూ. 5,000, 3) బాసిన శివ భాస్కర్ సౌమిత్ 73వ ర్యాంకు సాధించగా రూ. 2,000 నగదు పురస్కారం, 4) జాడ సాయినాధ్ ఐఐటిలో 1742వ ర్యాంకుకు రూ. 2,000 నగదు బహుమతి, 5 యర్రా గౌరీ ప్రత్యూష ఐఐటిలో 2965వ ర్యాంకు రూ. 2,000 (6) అనకం వెంకటేష్ ఐఐటిలో 1403వ ర్యాంకు నీట్‌లో సాధించగా రూ. 2,000 నగదు బహుమతిని, (7) కనకం వందన నీట్‌లో 7256వ ర్యాంకు సాధించగా రూ. 2,000 నగదు బహుమతి ఆందజేశారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణను రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట చినరాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివశంకర య్య అతిధిలుగా విచ్చేశారు. విశాఖ దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ, కటకం సాంబమూర్తి, ఉప్పు సత్యనారాయణ, గోరు శ్రీనివాస్, కాకర్ల రాజారావు మరియు బాపూజీ పాల్గొన్నారు.











Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ҡ Phone : 2564353, Fax : 0891-2569004 ҡ e-mail: vijayabhanudaily@gmail.com